TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 68 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శుక్రవారం17 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

# ‘బుల్లెట్’ గుబులు!

- నగర శివార్లలో నుంచే బుల్లెట్ ట్రైన్
- పంట పొలాల మధ్య నుంచి ముంబయికి
- 15 రోజులుగా బుల్లెట్ రైలు మార్గానికి మార్కింగ్
- పంట పొలాల మధ్య నుంచే ముంబయికి
- హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ మార్గమంతా వ్యవసాయ పొలాల మధ్యలో నుంచే



హైదరాబాద్

హైదరాబాద్ నగర శివారుల్లోని శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి దేశ ఆర్థిక రాజధాని ముంబయికి హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ మార్గానికి అడుగులు వేగంగా ముందుకు పడుతు న్నాయి. ఇప్పటికే సంబంధిత అధికార యంత్రాంగం దీనికి సంబంధించి మార్కింగ్ పనులను చేస్తున్నారు. ప్రస్తుతం హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ మార్గమంతా వ్యవసాయ పొలాల మధ్యలో నుంచే వెళ్తుండటంతో అన్నదాతలు తీవ్ర భయాం దోళనకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న ఏడు బుల్లెట్ రైళ్లలో మూడు మార్గాలు తెలంగాణలోనే ఏర్పాటవుతున్నాయి. ఇదే విషయాన్ని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించడంతో నగర - మిగతా3లో



## డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తాం

- పార్లమెంట్ సమావేశాల్లో అయోధ్య విరాళాల చోరీని ఎండగడతాం
- జులై 20 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు
- ఢిల్లీలోని సోనియా నివాసంలో సమావేశమైన కాంగ్రెస్ అగ్రనేతలు
- పార్లమెంట్ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తామని వెల్లడి



## కనుల పండువగా మొదలైన గోల్కొండ బోనాలు

- తొలి బోనం సమర్పించిన కుమ్మర్లు
- గోల్కొండలో ఆషాఢమాస బోనాలు
- రాష్ట్ర ప్రభుత్వం తరపున లంగర్‌హౌస్ నుంచి బంగారు బోనం
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న మంత్రులు పొన్నం, కొండా సురేఖ

హైదరాబాద్

తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఆషాఢమాస బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారికి 11 బోనాలతో కుమ్మరులు తొలి బోనం సమర్పించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారం భించారు. హైదరాబాద్ లంగర్‌హౌస్ నుంచి ప్రభుత్వం తరఫున బంగారు బోనం, పట్టు వస్త్రాలను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ సమర్పించారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ. 15.05 కోట్లను ఈ ఉత్సవాల కోసం - మిగతా3లో



## హర్మూజ్ గుండా వెళ్లే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదు

- భారత్ కీలక ఆదేశాలు
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకు ఈ ఆదేశాలను అమలు చేయాలని నిర్దేశం
- భారతీయ నావికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీజీఎంవివరణ



## 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

- సీబీఎస్ఈని ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- 9వ తరగతిలో మూడో భాష ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం
- 9వ తరగతిలో మూడో భాషను ప్రారంభించడం కాదు, ఆపేయాలన్న కోర్టు
- ఇది విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెంచుతుందని వ్యాఖ్య
- కొత్త భాషను 6వ తరగతిలోనే ప్రవేశపెట్టాలని కేంద్రానికి సూచన

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

- ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే లేఖ
- డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశానికి డిమాండ్
- సవరించిన బిల్లులపై ముందస్తు చర్చకు విజ్ఞప్తి
- ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందని బిల్లు
- పార్టీలకు అధ్యయనం చేసేందుకు సమయం ఇవ్వాలని విన్నపం



కేంద్రానికి కాంగ్రెస్ కీలక విజ్ఞప్తి

## ఓట్లు వేయలేదనే కక్షతోనే సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేశారు



- బీఆర్ఎస్‌పై పొంగులేటి ఫైర్
- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఆదరించలేదని బీఆర్ఎస్ కక్షగట్టిందన్న పొంగులేటి
- సీతారామ ప్రాజెక్టుకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపాటు
- అబద్ధాలు చెబుతూ కాలం గడుపుతున్నారని ఆగ్రహం
- ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది
- “గత ప్రభుత్వం కట్టిందని మేము ఏ ప్రాజెక్ట్‌ను వదిలేయం

హైదరాబాద్

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎప్పుడూ సరిగా ఆదరించడం లేదనే కక్షతోనే... ఆ జిల్లాకు అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్టుతో పాటు పలు నీటి పారుదల ప్రాజెక్టులను గత పాలకులు గాలికి వదిలేశారని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి ఈరోజు ఆయన ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు - మిగతా3లో



## సముద్ర గర్భంలో 392 మీటర్ల లోతున రహదారి

- ప్రపంచంలోనే అతిపెద్ద సబ్‌సీ టన్నెల్..
- నార్వే ఇంజనీరింగ్ అద్భుతం!
- ప్రపంచంలోనే అత్యంత పొడవైన, లోతైన సముద్రగర్భ రహదారి టన్నెల్‌ను నిర్మిస్తోన్న నార్వే
- 27 కిలోమీటర్ల పొడవు.. సముద్ర మట్టానికి 392 మీటర్ల లోతులో ఈ టన్నెల్ నిర్మాణం
- నిర్మాణంలో ఎదురవుతున్న బలహీనమైన రాతి పొరలు, నీటి లీకులు వంటి భౌగోళిక సవాళ్లు
- పశ్చిమ తీరంలో ప్రయాణ సమయాన్ని 40 నిమిషాల వరకు తగ్గించడం దీని ప్రధాన లక్ష్యం

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులపై సర్ ప్రక్రియ

- సర్ ప్రక్రియలో వేధిస్తున్న మారు పేరు ముప్పు
- ఓటు హక్కు కోల్పోయే ప్రమాదంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు
- గతంలో సింగరేణిలో మారుపేరుతో ఉద్యోగంలో చేరిన వారికి సర్ తలనొప్పి
- 10 వేల మంది విశ్రాంత ఉద్యోగులు ఓటు కోల్పోయే అవకాశం
- కుటుంబ సభ్యులతో కలిపి 25 వేలమంది ఓటర్లకు చేరిక



హైదరాబాద్

ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న సర్ ప్రక్రియ పలువురు ఓటర్లకు తలనొప్పి తెచ్చిపెడుతోంది. ప్రధానంగా సింగరేణిలో దశాబ్దాల కింద మారు పేరుతో ఉద్యోగంలో చేరి, ప్రస్తుతం జీవించి ఉన్న వారిలో చాలా మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం నెలకొం ది. ఇలా పేరు మార్చుకొని కొలువు చేసి, పదవీ విరమణ పొంది తమ స్వగ్రామాల్లో ఉంటూ సొంత పేరుతో చెలామణి అవుతున్న వారితో పాటు వారి కుటుంబ సభ్యుల ఓటు హక్కు గల్లంతయ్యే ప్రమాదం ఏర్పడింది. 1970 నుంచి 1990 మధ్య కాలంలో టెక్నాలజీ అంతలా అభివృద్ధి చెందలేదు. ఈ సమయంలో సింగరేణిలో జనరల్ మేనేజర్ (జీఎం) స్థాయిలోనే ఉద్యోగాలు కల్పించే వెసలుబాటు ఉండేది. దీంతో అక్కడ - మిగతా3లో

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పనులపై ఎన్నికల నమోదు అధికారి నారాయణ్ అమిత్ క్షేత్ర పరిశీలన





**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూలై 16:**
శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల నమోదు అధికారి నారాయణ్ అమిత్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నోడల్ అధికారులు, పర్యవేక్షకులతో కలిసి వివిధ ప్రాంతాలను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా రాయదుర్గ, రెయిన్‌బో కాలనీ, పైలం కౌంటీ, మస్జిద్‌బండ, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, పటేల్ పార్క్, కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.సేకరించిన దరఖాస్తులను అదే రోజు అంతర్జాలంలో నమోదు చేసి ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో ఒకే వ్యక్తి పేర్లు రెండుసార్లు నమోదు కాకుండా, తప్పుడు నమోదులు లేకుండా వంద శాతం ఖచ్చితమైన, స్వచ్ఛమైన ఓటరు జాబితాను రూపొందించాలని సూచించారు. అలాగే ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రాముఖ్యతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.నిర్దేశిత గడువులోపు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అన్ని స్థాయి అధికారులను ఎన్నికల నమోదు అధికారి నారాయణ్ అమిత్ ఆదేశించారు.

# జన హృదయ నేత స్వర్గీయ పీజేఆర్ కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం..

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 16:**
చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియం సమీపంలో ఘనంగా నిర్వహించిన స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్, మియాపూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని, పీజేఆర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ,పిఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ , స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి కుమార్తె పి.విజయా రెడ్డి , తెలంగాణ యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ , పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ పీజేఆర్ తన జీవితాన్ని పేదల సంక్షేమం, కార్మికుల హక్కుల పరిరక్షణ, ప్రజాసేవకు అంకితం చేసిన అసామాన్య ప్రజానాయకుడని కొనియాడారు. ఆయన ప్రజాకేంద్రిత రాజకీయాలు, సేవా భావం , నిరంతర పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన మహోన్నత నాయకుడైన పీజేఆర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుదామని ఈ సందర్భంగా సంకల్పం వ్యక్తం చేశారు.




# హాఫీజ్‌పేట్ రేషన్ షాప్‌లో అక్రమాలపై ప్రజల ఆగ్రహం..

**డీలర్ సస్పెన్షన్, క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్..**
**తెలుగుజ్యోతి మియాపూర్, జూలై 16**
శేరిలింగంపల్లి మండలం హాఫీజ్‌పేట్ లోని రేషన్ షాపు నెం.1581409లో అక్రమాలపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ డీలర్ ఒక్కో రేషన్ కార్డు నుంచి రూ.200 నుంచి రూ.300 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని, నాసిరకం, పురుగులు పట్టిన బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపిస్తూ మహిళలు, పురుషులు ఆందోళనకు దిగారు.స్థానికులు ఈ విషయాన్ని సామాజిక కార్యకర్త ఎం.డి. అక్తర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ప్రజలతో కలిసి రేషన్ దుకాణాన్ని సందర్శించి డీలర్‌ను నిలదీశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో స్థానికులు రేషన్ షాప్ వద్దకు చేరుకుని డీలర్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోపణల ప్రకారం, రేషన్ షాప్ లైసెన్స్ ఒకరి పేరుపై ఉండగా, నిర్వహణ మాత్రం మరొకరు చేపడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా గతంలో కూడా ఈ షాప్‌పై అనేక ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.నాసిరకం బియ్యం పంపిణీపై ప్రశ్నించిన ప్రజలతో డీలర్ తండ్రి అనుచితంగా ప్రవర్తించారని కూడా ఆరోపించారు. ప్రజా పంపిణీ వ్యవస్థను కొందరు వ్యక్తిగత ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారని, దీనివల్ల నిజమైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సంబంధిత రేషన్ డీలర్ లైసెన్స్‌ను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు అక్రమ వసూళ్లు, నాసిరకం రేషన్ పంపిణీ, ప్రజలను మోసం చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, అవసరమైతే క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక మహిళలు, పురుషులు డిమాండ్ చేశారు.జిల్లా సివిల్ సప్లైస్ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ నిర్వహించి బాధ్యులపై ఆదర్శప్రాయమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఎం.డి. అక్తర్‌తో పాటు స్థానికులు ప్రభుత్వాన్ని కోరారు.




# ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలి: కొలన్ హన్మంత్ రెడ్డి

**తెలుగు జ్యోతి న్యూస్ దుండిగల్, జూలై 16**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ డివిజన్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో జరుగుతున్న ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల ప్రక్రియపై అధికారులను, పార్టీ నాయకులను అడిగి తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలకు సంబంధించిన వివరాలను ప్రజలకు చేరవేసి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి, 296 దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ రావు గౌడ్, బొట్ల విజయకుమార్, మహేందర్ యాదవ్, కావలి శశికుమార్, పీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, ఆకుల ప్రేమ్ కుమార్, బాబు, చిన్న ముత్యం రెడ్డి, మధు, జక్కుల కృష్ణ, సిరిగల బాబు, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన జీవిఆర్ గారు




**తెలుగు జ్యోతి జూలై 16 కూకట్ పల్లి :**
స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా 249 కూకట్పల్లి డివిజన్, గాయత్రీనగర్ కమ్యూనిటీ హాల్లో బిఎల్ఓ ల పనితీరును పరిశీలించిన జిహెచ్ఎ౦సి డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆంజనేయులు గారు ఆయనతో పాటు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గొట్టిముక్కల వెంకటేశ్వర రావు జీవిఆర్ గారు పాల్గొన్నారు. మరియు ప్రశాంత్ నగర్ డివిజన్ ఎవిబి పురంలో బి ఎల్ ఓ లను కలిసి ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన శ్రీ గొట్టిముక్కల వెంకటేశ్వర రావు గారు ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, ప్రశాంత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చందర్ రావు, కూకట్పల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు మేకల రమేష్, = వాసు, ఫాల్గుణ రావు సతీష్ స్థానికులు పాల్గొన్నారు.

## అధిక పాల ద్రవ్యోల్బణం మధ్య హెరిటేజ్ ఫుడ్స్‌కు రికార్డు ఆదాయం

Heritage™
HEALTH AND HAPPINESS

**హైదరాబాద్ జూలై 16( తెలుగు జ్యోతి)**
ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ హెరిటేజ్ ఫుడ్స్ 2026--27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.13,381 మిలియన్ల ఆదాయాన్ని నమోదుచేసి కొత్తమైలురాయిని చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే ఆదాయం 18 శాతం పెరిగింది. విలువ జోడించిన పాల ఉత్పత్తుల వాటా మొత్తం ఆదాయంలో రికార్డు స్థాయిలో 44 శాతానికి చేరుకుంది.పాల కొరత, సేకరణ ధరలు పెరిగినప్పటికీ రైతులకు ప్రాధాన్యం ఇస్తూ పాల సేకరణను 2 శాతం పెంచింది. పనీర్, పెరుగు, మజ్జిగ, లస్సీ, ఐస్‌క్రీమ్ వంటి ఉత్పత్తుల అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఐస్‌క్రీమ్ విభాగం 65 శాతం వృద్ధితో రూ.550 మిలియన్లకు పైగా ఆదాయాన్ని సాధించింది. అయితే ముడి పాల ధరలు పెరగడంతో నిర్వహణ లాభం, నికర లాభంలో తగ్గుదల నమోదైంది. అయినప్పటికీ విలువ జోడించిన ఉత్పత్తులు, కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణ, పంపిణీ విస్తరణ ద్వారా దీర్ఘకాలిక వృద్ధిని కొనసాగిస్తామని హెరిటేజ్ ఫుడ్స్ వెల్లడించింది.

## క్యాచ్ ది రైన్‌తో నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి,





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 16**
వర్షపు నీటిని ప్రతి ఇంట్లో భద్రపరిచి భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడాలని కొత్తూరు మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి అన్నారు గురువారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్‌లో జాతీయ జల మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "క్యాచ్ ది రైన్" అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షపు నీటి సంరక్షణ, నీటి పొదుపు, ప్రతి నీటి బొట్టు విలువను గుర్తించి సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. ఇంటి వద్దే వర్షపు నీటిని నిల్వ చేసుకునే విధానాలను అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో నీటి సమస్యను అధిగమించవచ్చని సూచించారు.పాఠశాల ప్రిన్సిపల్ పార్వతి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమన్నారు. పాఠశాల తరఫున ఇలాంటి సామాజిక బాధ్యత కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు విద్యార్థులకు వర్షపు నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు నీటిని ఆదా చేస్తూ సుస్థిర భవిష్యత్తు కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కైసర్‌నగర్ ఎల్లమ్మ ఆలయానికి 20000 వేల ఆర్థిక సహాయం..

**ఆధ్యాత్మిక సేవకు అండగా అప్పలరాజు, కస్తూరి బాలరాజు ఆలయానికి ఆర్థిక తోడ్పాటు.. దాతలను అభినందించిన కమిటీ సభ్యులు**

తెలుగు జ్యోతి న్యూస్ కైసర్ నగర్: జూలై 16





కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కైసర్‌నగర్ డబుల్ బెడ్‌రూం కాలనీలో ఉన్న శ్రీ ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధి, ఆలయ నిర్వహణ కార్యక్రమాలకు సహకారం అందిస్తూ సామాజిక సేవా దృక్పథంతో అప్పలరాజు, కస్తూరి బాలరాజు రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారి సేవాభావాన్ని అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి అందిస్తున్న సహకారం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భక్తుల సహకారంతో ఆలయంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విరాళం అందజేసిన అప్పలరాజు, కస్తూరి బాలరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని, ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. భక్తుల సహకారంతో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వేణు, వైస్ చైర్మన్ రమణ నాయుడు, సరిత, సరోజిని, రాణి, లక్ష్మి, రాకేష్‌తో పాటు పలువురు భక్తులు, కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ జగదాంబిక వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవం ..

మియాపూర్, తెలుగుజ్యోతి జులై 16:





శ్రీ శ్రీ శ్రీ జగదాంబిక వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు మియాపూర్ ఎస్ ఆర్ ఎస్టేట్స్ లో గంగాధర శాస్త్రి మరియు శ్రీమతి రమాదేవి దంపతులు ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం రోజు శ్రీ జగదాంబిక వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవములు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా గురువారం రోజు దుర్గాసూక్త అభిషేకం, లలితా సహస్రనామ పూర్వక కుంకుమార్చన, రాజశ్యామల అమ్మవారి మూల మంత్ర హోమం , మహా మంగళ నీరాజనం, మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి వచనం మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ , పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ , మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, చక్ర పాణి , రావెళ్ల శ్రీనివాస్ , గాయత్రి , రాజేశ్వరి , వసుమతి , మంజుల, పద్మశ్రీ , లికిత , ఉష , రాజేశ్వరి , శాంతమ్మ, ఈశ్వరి, విజిత , ఎస్ ఆర్ ఎస్టేట్స్ లోని మహిళా మణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ దోనేపూడి రమాదేవి దంపతులు రాజశ్యామల యాగ హోమం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధీ, శ్రీకాంత్ లకి వేద ఆశీర్వాదం అందించారు. వారితో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ రాజ్యశ్యామల యాగ హోమం చేసిన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ దంపతులని ఆశీర్వదించారు. అలాగే ఈ నవరాత్రులు నిర్వహించినటువంటి గంగాధర్ శాస్త్రి దంపతులను, వేద పండితులను శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధీ సత్కరించడం జరిగినది. పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించడం జరిగింది

# సిద్ధాపూర్ 641 జీవో డంపింగ్ యార్డ్ రద్దు వరకు ఉద్యమం ఆగదు..







**పార్టీలకు అతీతంగా ప్రజలంతా ఒక్కటవ్వాలి: ఎంపీ డీకే అరుణ వినతి పత్రం అందజేసిన జేపీసీ కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ, ఇతర కమిటీ అధ్యక్షులు**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 16



కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ రద్దే ప్రజల ఏకైక లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, రైతులు, గ్రామస్తులు ఒకే వేదికపై నిలబడి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ అన్నారు. డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు సిద్ధాపూర్‌కు విచ్చేసిన మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి, డంపింగ్ యార్డ్ రద్దుకు పూర్తి మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ, సిద్ధాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని సుమారు 50 గ్రామాల ప్రజల జీవితాలపై డంపింగ్ యార్డ్ తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో అధికంగా చిన్న, సన్నకారు రైతులు నివసిస్తున్నారని, వ్యవసాయ భూములు, భూగర్భ జలాలు, పర్యావరణం కలుషితమైతే వేలాది కుటుంబాల జీవనాధారం ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ముందుకు సాగడం సరికాదని, వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం ఏ ఒక్క పార్టీకి చెందినది కాదని, ఇది ప్రజల భవిష్యత్తును కాపాడే పోరాటమని ఆయన స్పష్టం చేశారు. పార్టీల జెండాలు, ఎజెండాలు పక్కనపెట్టి ప్రజలంతా రైతు కండువాతో ఒకే వేదికపైకి రావాలని పిలుపునిచ్చారు. త్వరలో చేపట్టనున్న చలో సచివాలయం లేదా చలో కలెక్టరేట్ కార్యక్రమాలకు లక్షలాది మంది ప్రజలు తరలివచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం జీవో నంబర్ 641ను వెంటనే రద్దు చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షతో పాటు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ రద్దుకు మద్దతు ప్రకటించిన ఎంపీ డీకే అరుణకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ, అంబటి ప్రభాకర్, ఎల్లారం శేఖర్ రెడ్డి, తో రాంబాల్ నాయక్, అందే బాబయ్య, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విషువర్ధన్ రెడ్డి, దేపల్లె అశోక్ గౌడ్, అమలాపురం నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ వడ్డే తులసమ్మ బాలయ్య, అంతపురం మహేందర్ రెడ్డి, ఎర్రవెల్లి నాగరాజ్ చారి, బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, వనం శ్రీనివాస్, మిట్టు నాయక్, లక్ష్మణ్ నాయక్, సున్నాల గణేష్, కదల శ్రీశైలం, కుమ్మరిగూడెం పాండు, సంతోష్ నాయక్, ఎమ్మె మల్లేష్, జామకాయల కృష్ణయ్య, మన్నె లక్ష్మయ్య, ఎమ్మె కృష్ణయ్య, బాబు రాజ్ నాయక్‌తో పాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తూరు మండల టూ వీలర్ మెకానిక్ సంఘానికి నూతన కమిటీ అధ్యక్షుడు కోడి చేర్ల చందు ముదిరాజ్






తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 16

కొత్తూరు మండల టూ వీలర్ మెకానిక్ సంఘానికి నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండవసారి సంఘం అధ్యక్షుడిగా నర్సప్పగూడ గ్రామానికి చెందిన కొడిచర్ల చందు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా విక్రం రెడ్డి, జనరల్ సెక్రటరీగా రమేష్, ట్రెజరర్‌గా పి. శేఖర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా టూ వీలర్ మెకానిక్‌లు నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, సంఘం అభివృద్ధి, మెకానిక్‌ల సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ కూడా సభ్యుల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం కట్టుబడి పనిచేస్తామని తెలిపింది.

## ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘాలు



తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

శ్రీకాకుళం లో ఈరోజు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ని ఆంధ్రప్రదేశ్ లో ఉన్న దళితుల సమస్యలపై కలవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లో 28 జిల్లాలో సివిల్ రైట్స్ ఏర్పాటు చేసి దళితుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా సివిల్ రైట్స్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలి మరియు శ్రీకాకుళం జిల్లాలో దళితుల అసైన్డ్ భూములను పెత్తందారులు బెదిరించి లాక్కోవడం జరిగినది వీటిపై కమిషన్ చైర్మన్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఆయన సానుకూలంగా స్పందించి తొందర్లో ఈ యొక్క సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది .ఆయన కలిసినవారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఏపి.ఎస్.ఆర్. టి.సి షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అనుముల వినోద్ రాజు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి ప్రభు ,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ దుప్పాడ అప్పలరాజు, వంక రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ కాలనీలో సర్ హెల్ప్ డిస్క్ పరిశీలించిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావూరు మల్లేశ్వరరావు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి 16

నిజాంపేట సర్కిల్ నిజాంపేట్ ఫేజ్-2లో బ్లాక్-9 , బ్లాక్-10 సమీపంలో సర్ ప్రక్రియ కోసం ప్రజల సౌకర్యార్థం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయబడింది. అక్కడికి వచ్చిన వారికి సర్ దరఖాస్తులు నింపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సర్ లో దరఖాస్తు తప్పనిసరిగా చేసుకోవాలని మీ ఇంటి దగ్గరికి వచ్చిన బి ఎల్ ఓ లకు సహకరించి మీ సమాచారాన్ని అందించి వారు ఇచ్చిన ఓటు అప్లికేషన్ పూర్తి చేసి ఇవ్వాలని తెలిపారు. మీకు ఇంకా ఏదైనా సమస్య ఉంటే మీ కాలనీలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ దగ్గరకి వెళ్లి అక్కడ ఉన్న బి ఎల్ ఏ లతో మీకు కావాల్సిన సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని, మీ కుటుంబ సభ్యులందరి సర్ ప్రక్రియను పూర్తి చేసుకోగలరని రావూరు మౌళేశ్వరరావు జిల్లా ప్రధానకార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# ఆమదా లవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ ని కలిసిన ఎలక్ట్రానిక్ మీడియా అండ్ ప్రింట్ మీడియా యూనియన్








**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

ఆమదాలవలస పట్టణానికి నూతనం నియమితులైన సర్కిల్ ఇన్స్పెక్టర్ ని కలిసిన ఆమదాలవలస ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సనపల శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు పాతిన రామ్మోహన్ సెక్రటరీ బొడ్డేపల్లి రవికుమార్, సభ్యులు దవల శ్రీనివాస రావు,గురుగుబెల్లి గోవిందరావు, పొన్నాడ విజయ్ కృష్ణ, గురుగుబెల్లి అనిల్ కుమార్, కుర్మాన సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సనపల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో కీలక పాత్ర పోషించినటు వంటి పోలీసు వ్యవస్థ ఎంతో గొప్పదని, ప్రజలకు పోలీసు వారికి అనుసంధానకర్తవాలే మీడియా ఎప్పుడూ వ్యవహరిస్తుందని, ఆముదాలవలస ప్రెస్ క్లబ్ తరపున పోలీసు వారికి మరియు ఆమదాలవలస ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అండ్ ప్రింట్ మీడియా యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# కొంపల్లి ఫ్లైఓవర్ కింద కూలి దారుణ హత్య

**మద్యం మత్తులో అడ్డా కూలీల మధ్య ఘర్షణే కారణమా?..**
**నిందితుల కోసం గాలిస్తున్న పేట్ బషీరాబాద్ పోలీసులు**

**తెలుగు జ్యోతి న్యూస్ కొంపల్లి: జూలై 16**



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ పరిధిలోని కొంపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ ప్రాంతంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న కొంపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఓ కూలీ హత్యకు గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గురువారం ఉదయం స్థానికులు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రాథమిక విచారణలో బుధవారం అర్ధరాత్రి సమయంలో మద్యం సేవించిన అడ్డా కూలీల మధ్య జరిగిన ఘర్షణ తీవ్ర రూపం దాల్చడంతో ఈ హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మాటామాటా పెరగడంతో జరిగిన దాడిలో ఓ కూలీ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది.మృతుడిని నల్లింహాలుగా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. హత్యకు పాల్పడిన నిందితులు ఘటన అనంతరం పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పేట్ బషీరాబాద్ పోలీసులు ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హత్యకు దారితీసిన పూర్తి కారణాలు, ఘటనలో ఎంతమంది పాల్గొన్నారు అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.ఈ దారుణ ఘటనతో కొంపల్లి ఫ్లైఓవర్ పరిసర ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, స్థానికులు నిర్మాణ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులను కోరుతున్నారు.

# మియాపూర్‌లో జెప్టో డెలివరీ బాయ్‌పై దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

**నిందితుడు బసోడి అభిషేక్ అరెస్ట్.. రూ.400 నగదు స్వాధీనం**

**హైదరాబాద్, జూలై 16:**

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జెప్టో డెలివరీ బాయ్‌పై జరిగిన దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ప్రత్యేక దర్యాప్తు చేపట్టిన మియాపూర్ పోలీసులు నిందితుడు బసోడి అభిషేక్ (తండ్రి: బసోడి విజయేందర్)ను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి రూ.400 నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. జూలై 13 అర్ధరాత్రి 12.50 గంటల సమయంలో జెప్టో డెలివరీ బాయ్ బ్యాటరీతో నడిచే డెలివరీ బైక్‌పై గోపాల్‌రావు నగర్ రోడ్ నెం.18 ప్రాంతానికి ఆర్డర్ అందించేందుకు వెళ్తుండగా, శిల్పా అవెన్యూ కాలనీ సమీపంలో స్కూటర్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు అతడిని అడ్డగించారు. అనంతరం దాడి చేసి చంపేస్తామని బెదిరించి, అతని మొబైల్ ఫోన్‌ను బలవంతంగా అన్‌లాక్ చేయించి, బ్యాంకు ఖాతా నుంచి రూ.900 తమ ఖాతాకు బదిలీ చేసుకున్నారు. అలాగే అతని వద్ద ఉన్న రూ.5,000 నగదు లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మియాపూర్ పోలీసులు నిందితుడు బసోడి అభిషేక్‌ను అరెస్టు చేశారు. అతడిపై గతంలో కూడా మధురానగర్, మియాపూర్, జూబ్లీహిల్స్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దోపిడీ, చోరీ కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడు తన సహచరులతో కలిసి రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించే వారిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేసి నగదు, విలువైన వస్తువులను దోచుకునేవాడని దర్యాప్తులో వెల్లడైంది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో నిర్మానుష్య ప్రాంతాల్లో ఒంటరిగా ప్రయాణించకుండా ఉండాలని, అనుమానా స్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర పోలీస్ సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల అప్రమత్తతతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.




## పాడిపశువుల రైతులకు దాణా పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ "ఆనెపు"




**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :**

బూర్జి మండలం పెద్దపేట పంచాయతీలో పాడిపశువుల రైతులకు గురువారం పశువుల దాణాను పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు పాడి పశువుల దాన అనేది పశుపోషణలో ఒక ముఖ్యమైన అంశం. ప్రభుత్వాలు పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నాయి.పాడి పశువుల రైతులు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు దాశరెడ్డి మౌళి, వావిలపల్లి ఆదినారాయణ, గేదెల లక్షున్నాయుడు, జగన్, పెద్ద సంఖ్యలో పాడి రైతులు, గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్



**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 16**

నిజాంపేట సర్కిల్ నిజాంపేట్ సీనియర్ బిజెపి నాయకులు బీజేపీ బిల్డర్స్ సెల్ జిల్లా కన్వీనర్ పద్మ ప్రసాద్ తండ్రి అనారోగ్యంతో ఈ మధ్యకాలంలో పరమపదించిన విషయం తెలుసుకొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ వారి నివాసానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు రావుల శేషగిరి,విజయలక్ష్మి సుబ్బారావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు శేఖర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, బండారి లేఔట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్,ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, నిజాంపేట్ అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ హెల్ప్ డెస్కులు ఏర్పాటుచేసిన మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 16**



నిజాంపేట సర్కిల్ నిజాంపేట 273 వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత వారి నివాస కార్యాలయం దగ్గర సర్ హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేసింది .ఈ సందర్భంగా కాలనీ ప్రజలు అక్కడికి వచ్చి తమ ఓటు దరఖాస్తులు తీసుకొని వాటిని అక్కడే నింపి అక్కడ ఉన్న బిఎల్ఓ లకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్ని పనులు ఉన్నా ముందుగా సర్ లో మీ ఓటు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మీ ఓటు పోకుండా ఉండాలి అంటే తప్పనిసరిగా సర్ లో దరఖాస్తు నింపి బిఎల్ఓ లకు అందించాలని సూచించారు. ఇందులో మీకు ఏదైనా సమస్య ఉంటే ఇక్కడ ఏర్పాటుచేసిన హెల్ప్ డిస్కో ఉన్నవారితో ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## డాక్టర్ ఆకుల రమేష్ నాయకత్వం వహిస్తున్నారు






ఆయన స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా (ఎన్ జీవో) వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ గా సేవలందిస్తున్నారు. అలాగే 20 18 లో ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడంతో పాటు, తెలంగాణ వినియోగదారుల మండల ప్రధాన కార్యదర్శి, జాతీయ మానవ హక్కుల బోర్డు కమిటీ సభ్యుడు గా, తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్ సభ్యుడు, పీస్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటి పలు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం తెలంగాణ సారస్వత పరిషత్, కింగ్ కోటి, తిలక్ రోడ్, బొగ్గులకుంట, హైదరాబాద్,.. 500001 లో నిర్వహించినట్లు తెలిపారు. మరిన్ని వివరాలు, నామినేషన్లు మరియు నమోదు కోసం (82977266 13)బి9010177845 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష

**వంద శాతం ఖచ్చితమైన ఓటరు జాబితా సిద్ధం చేయాలని అధికారులకు నారాయణ్ అమిత్ ఆదేశం**

శేరిలింగంపల్లి, జూలై 16:

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతిపై నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ ఆధ్వర్యంలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సహాయ ఎన్నికల నమోదు అధికారులు, నోడల్ అధికారులు, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు పాల్గొన్నారు.సమావేశంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో సేకరిస్తున్న దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. సేకరించిన దరఖాస్తులను వెంటనే డిజిటలైజ్ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పనిచేయాలని నారాయణ్ అమిత్ ఆదేశించారు.నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి



అక్కడ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న సందేహాలపై అధికారులతో చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన మార్గదర్శకాలను జారీ చేశారు.అధికారులందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. రోజువారీ పురోగతిని



పర్యవేక్షిస్తూ నిర్దేశిత గడువులోగా వంద శాతం ఖచ్చితమైన ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నారాయణ్ అమిత్ అధికారులకు సూచించారు.

# ప్రతి మహిళ సురక్షితంగా ఇంటికి చేరే వరకు... ప్రభుత్వం అండగా ఉండాలి.”

**ఇదే “చంద్రన్న మహిళా సంరక్షణ కేంద్రం” ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం.**
**మహిళల భద్రత కోసం “చంద్రన్న మహిళా సంరక్షణ కేంద్రం” ప్రతిపాదనను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి సమర్పించిన ప్రతినిధులు**

తెలుగు జ్యోతి న్యూస్ శ్రీకాకుళం జిల్లా:

శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాల అభివృద్ధి మరియు మత్స్యశాఖల మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి, మహిళల భద్రత కోసం రూపొందించిన “చంద్రన్న మహిళా సంరక్షణ కేంద్రం” ప్రాజెక్టుకు సంబంధించిన వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను మంత్రి ఆసక్తిగా పరిశీలించి, ఇది మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఎంతో వినూత్నమైన, ప్రజోపయోగ కరమైన ప్రతిపాదన అని అభినందించారు. అనంతరం



ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి అవసరమైన ప్రక్రియను ప్రారంభించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాత్రి వేళల్లో అత్యవసర పరిస్థితుల కారణంగా ఇతర ప్రాంతాల్లో ఉండాల్సి వచ్చే మహిళలకు ప్రభుత్వ ఆధ్వర్యంలో సురక్షితమైన తాత్కాలిక ఆశ్రయం




కల్పించడం, వారి భద్రతను మరింత బలోపేతం చేయడమే ఈ “చంద్రన్న మహిళా సంరక్షణ కేంద్రం” ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం.మహిళల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ మా వినతిని సానుకూలంగా స్వీకరించి, విలువైన సూచనలు అందించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# నారాయణ హై స్కూల్‌లో విద్యార్థులకు క్యాబినెట్ ఎన్నికలు

**విద్యతోపాటు మెరుగైన సమాజం కోసం విద్యార్థులు పాటుపడాలి**
**- ఎస్ ఐ రామచంద్రయ్య**

తెలుగు జ్యోతి న్యూస్ చింతల్ : జూలై 16

చింతల్ పరిధిలోని నారాయణ హై స్కూల్ (కేపీహెచ్‌బీ బ్రాంచ్)లో విద్యార్థులకు క్యాబినెట్ ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీడిమెట్ల ఎస్ఐ దొరేటి రామచంద్రయ్య హాజరై, ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులకు హెడ్ బాయ్, హెడ్ గర్ల్ బ్యాడ్జీలను ప్రదానం చేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రామచంద్రయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికల్లో పాల్గొని నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ సంఘటనలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి, ఏడి మానస, ఆర్ఎన్‌డీ శ్రీలక్ష్మి, కోఆర్డినేటర్ లక్ష్మణ్, అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ క్యాబినెట్ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి.





## ‘హర్మ్యూజ్ గుండా వెళ్లే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదు’

అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రమైన వేళ హర్మ్యూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకల విషయంలో భారత ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీచేసింది. హర్మ్యూజ్ గుండా రాకపోకలు సాగించే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదని సముద్రయాన నియంత్రణ సంస్థ(డీజీఎంఏ) స్పష్టంచేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకు ఈ ఆదేశాలను అమలు చేయాలని నౌకల యజమానులు, నిర్వాహకులు, రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్స్ సంస్థలకు నిర్దేశించింది. గల్ఫ్ ప్రాంతంలో భద్రతా పరిస్థితులు దిగజారుతున్న వేళ భారతీయ నావికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీజీఎంఏ వివరించింది. పర్షియన్ గల్ఫ్, హర్మ్యూజ్ జలసంధితో పాటు పరిసర ప్రాంత జలాల్లో నిఘాను పెంచాలనీ నావిగేషనల్ హెచ్చరికలు, భద్రతాసలహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఐఎస్?పీఎస్? కోడ్‌ను కఠినంగా అమలు చేయాలని సూచించింది. నౌకాయానానికి సంబంధించిన అంతర్జాతీయ నియామవళిని కచ్చితంగా పాటించాలని పేర్కొంది. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన వివరాలను షేర్? చేసింది. గల్ఫ్? ప్రాంతంలో మారుతున్న పరిస్థితులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, భారత నావికుల భద్రతకు కట్టుబడి ఉన్నామని తెలిపింది.

**ఆ నౌకలు నేవిగేషన్ హెచ్చరికలను పట్టించుకోలేదా?**

కాగా అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో ఘర్షణలతో కూడిన హర్మ్యూజ్ జలసంధిలో అనేక వాణిజ్య నౌకలు దాడులకు గురవుతున్నాయి. తాజాగా యూఏఈ నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ఇద్దరు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆ రెండు నౌకలు నేవిగేషన్? హెచ్చరికలను విస్మరించినట్లు సమాచారం. అలాగే, ఇటీవల ఒమన్? తీరంలో జీఎఫ్?ఎస్? గెలాక్సీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్? దాడి చేసింది. ఆ దాడిలో ఒక భారతీయుడు గల్లంతయ్యాడు. తాజాగా అతడు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గల్లంతైన అనంతరం అతడిని కాపాడేందుకు చర్యలు చేపట్టినా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. మరోవైపు, భారతీయులు మృతి చెందడం పట్ల భారత్? తీవ్రంగా స్పందించింది.

## సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డు

**జీవో 641ను వెంటనే రద్దు చేయాలి నిరాహార దీక్ష చేస్తున్న బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డికి ఎంపీ డీకే అరుణ నిమ్మరసం అందించి దీక్ష విరమణ**

తెలుగు జ్యోతి న్యూస్
షాద్ నగర్ ప్రతినిధి జులై 16



కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిద్దాపూర్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు, రైతులు, యువకులు తరలివచ్చి డంపింగ్ యార్డు ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు. సమావేశంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొని ఐక్యంగా పోరాటానికి మద్దతు ప్రకటించారు.సమావేశం అనంతరం డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ గత ఏడు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డికి ఎంపీ డీకే అరుణ నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు.ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.641ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదని, ముందుగా ప్రజలను ఒప్పించి నిర్ణయం తీసుకుంటే అభ్యంతరం ఉండదన్నారు.హైదరాబాద్ నగరంలోని చెత్తను షాద్‌నగర్ ప్రాంతానికి తరలించడం ఏ మాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా రాజకీయాలకు అతీతంగా జేఏసీ ఏర్పాటు చేసి పోరాటానికి సిద్ధమైన ప్రజలను అభినందించారు.సిద్దాపూర్ ఒక్క గ్రామ సమస్య కాదని, పది కిలోమీటర్ల పరిధిలో సుమారు 50 గ్రామాల ప్రజలు కాలుష్య ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. పార్టీల కంటే ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, పచ్చని వ్యవసాయ భూముల్లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.షాద్‌నగర్ ప్రాంతంలో ఇప్పటికే పరిశ్రమల కాలుష్యం అధికంగా ఉందని, రైతులు వ్యవసాయం, పాడిపంటలు, పాలు, పండ్లు, కూరగాయలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి ప్రాంతంలో ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, దేపల్లె అశోక్ గౌడ్, అమడాపురం నరసింహ గౌడ్, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, ఎర్రవెల్లి నాగరాజు చారి, వన్నం శ్రీనివాస్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్ డంపింగ్ యార్డును వెంటనే రద్దు చెయ్యాలి.!



ప్రజలు జీవించే హక్కును కాపాడాలి.!
పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు..!

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డును వెంటనే రద్దు చేయాలని ప్రజలు జీవించే హక్కును కాపాడాలని డిమాండ్ చేస్తు సిద్దాపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు స్థలంలో గ్రామస్తులతో పాటు గిరిజనులతో తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర కమిటీ మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నేతలు సమావేశమయ్యారు సిద్దాపూర్ పరిసర గ్రామాలను తండాలను సందర్శించి నిజ నిర్ధారణ జరిపారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఐటి పరిశ్రమల కోసం రైతుల నుండి దాదాపు 300 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములలో ఐటీ పార్క్ మరియు ఇతర ఉపాధి పరిశ్రమలు కాకుండా ప్రజల జీవితాలను హరించే డంపింగ్ యార్డును ఏకో టౌన్షిప్ పేరుతో ఏర్పాటు చేయాలని జీవో 641 విడుదల చేయడం జరిగిందని ఈ డంపింగ్ ఏర్పాటు చేయడం వల్లనా దాదాపు 7 మండలాలలోని 50 గ్రామాలకు చెందిన ఆరు లక్షల మంది ప్రజలు ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రభావానికి గురవుతున్నారని అంతేకాకుండా సిద్దాపూర్ గ్రామంలో ఉండే చెరువులు కలుషితమవుతూ ప్రజలకు వన్య ప్రాణులకు మరియు ప్రకృతి వనరులు మొత్తం కలుషితమయ్యే అవకాశం ఉందని ఈ ప్రాంతం నుండి వ్యవసాయం చేసి హైదరాబాద్ కు కూరగాయలు పాలు ఎగుమతి చేయడం జరుగుతుందని ఈ డంపింగ్ యార్డ్ వల్ల ఆహార పదార్థాలు కూడా పూర్తిగా విషపూరితమయ్యే అవకాశం ఉందని ఇప్పటికే కొత్తూరు ఇండస్ట్రియల్ గా ప్రకటించినందున ఎన్నో కాలుష్యకారక పరిశ్రమలు ఏర్పాటుతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని భూగర్భ జలాలు ఇప్పటికే కలుషితమయ్యాయని డంపింగ్ యార్డ్ వల్ల గాలి కాలుష్యంతో పాటు భూగర్భ జలాలు విషపూరితమైయై ఆందోళనలో ప్రజలు ఉన్నారని అత్యంత ప్రమాదమైన క్యాన్సర్ లాంటి వ్యాధులు మరింత విస్తరించే అవకాశం ఉందని కాబట్టి వెంటనే జీవో 641 ను రద్దు చేసి డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు సహాయ కార్యదర్శి తిరుమలయ్య సుభాన్ బాలయ్య రాములు వెంకటేష్ బాలయ్య బస్వరాజ్ఎల్హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాలాల్ నాయక్ మిట్టు నాయక్. తదితరులు పాల్గొన్నారు..

# తెర్పోల్ గ్రామంలో ముళ్ళ పొదలు తొలగిస్తూ, ఫార్మేషన్ రోడ్డు చేపడుతున్న సర్పంచ్ సతీష్ ముదిరాజ్.

తెలుగు జ్యోతి న్యూస్ 16 జూలై కొండాపూర్.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన సత్యనారాయణ ముదిరాజ్ ,గత కొన్ని సంవత్సరాలుగా జన్మనిచ్చిన ఊరు కోసం, అనేక సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నారు, గ్రామంలో విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, షూస్ పంపిణీ చేసినారు. ఆపదలో ఉన్న పేదవారికి తోచిన సహాయం చేయడం ఆయన నైజం, గ్రామ ప్రజలు ఈయన చేసిన సేవలను గుర్తించి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించినారు. ఈ మధ్యనే గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతుల కల్పన, నిర్వహించిన సతీష్ ముదిరాజ్, గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక కార్యకర్తగా అనేక సేవా కార్యక్రమాలు చేసినాను అన్నారు. గ్రామ 9వ వార్డు వార్డులో నడవడానికి ఇబ్బంది అవుతుందని గ్రామపంచాయతీ వార్డు మెంబర్ అంజయ్య మరియు వార్డు సభ్యులు సర్పంచ్ సతీష్ కు తెలియజేయగానే, వెంటనే పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ సతీష్, పంచాయతీ సభ్యులు అంజయ్య మరియు గ్రామ ప్రజలను తీసుకువెళ్లి ఉప సర్పంచ్ బి మల్లేష్ సమస్యను పరిశీలించి వెంటనే పనులు ప్రారంభించి రోడ్డుకు అడ్డంగా ఉన్న ముల్లా చెట్లను, పొదలను, తొలగించినామన్నారు. ఫార్మేషన్ రోడ్డును నిర్మించిన గ్రామ సర్పంచ్ సత్యనారాయణ ముదిరాజ్. ఉప సర్పంచ్ బి మల్లేష్,ఈ కార్యక్రమానికి చూసి గ్రామ ప్రజలు ఉప సర్పంచ్ మల్లేశంను సర్పంచ్ సత్యనారాయణ ముదిరాజ్ ను అభినందిస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ అధికారులను కలవడం, ప్రజా ప్రతినిధులను కలిసి సమస్యను పరిష్కరిస్తున్న గ్రామ సర్పంచ్ సతీష్ కు గ్రామ ప్రజలు యువకులు, మహిళలు అభినందనలు తెలియజేస్తున్నారు . గ్రామ సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ భగవంతుడు నాకు ఇచ్చిన ఆర్థిక వనరులలో నుంచి కొంత భాగం స్వచ్ఛందంగా ,మా గ్రామం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తానని, పేద ప్రజల బాధ నా బాధగా భావించి తోచిన సహాయం చేస్తానన్నారు . నాకు తెర్పోల్ గ్రామ ప్రజలు ఆశీర్వదించి నమ్మకంతో సర్పంచిగా గెలిపించిన వారందరికీ వారికి సేవలు చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి, ప్రజా ప్రతినిధుల వద్దకు





వెళ్లి గ్రామానికి అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# షాద్ నగర్ లో జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డీసీపీ శిరీష.





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 16

షాద్‌నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో కళింగ కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డీసీపీ శిరీష ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులతో కలిసి రథయాత్రలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, సీఐ సీతారాం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, కొమ్ము కృష్ణ, చందు నాయక్, సయ్యద్ ఖదీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ లోహాటి, తంగడపల్లి శంకర్, మనీష్, మాధవులు యాదవ్, జయప్రకాష్, గంగమణి సత్తయ్య, రవితేజ, లింగారెడ్డిగూడ అశోక్, జగదీష్, నీరటి వాసుతో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు. రథయాత్ర సందర్భంగా ఆర్టీసీ కాలనీ పరిసర ప్రాంతాలు భక్తులతో కళకళలాడగా, కళింగ కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏర్పాట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి ఆశీస్సులు పొందారు..

# ప్రత్యర్థి పార్టీల మధ్య మానవీయ రాజకీయాలకు నిదర్శనంగా నిలుస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**బాధలో ఉన్న నేతలను పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.**

తెలుగు జ్యోతి న్యూస్ 16 జూలై సంగారెడ్డి ప్రతినిధి.

రాజకీయాల్లో తీవ్ర విమర్శలు ఒకరిపై ఒకరు ఆరోపణలు సహజమే, అయితే వ్యక్తిగత విషాదాలు, ఆరోగ్య సమస్యలు ఉన్న సమయంలో రాజకీయాలకు అతీతంగా స్పందించడం ప్రజల్లో మంచి సందేశాన్ని ఇస్తుంది. సదాశివపేట మండలం బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ హరిపుద్దీన్ ను సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పరామర్శించడం అలాంటి రాజకీయ సంస్కృతికి ఉదాహరణగా నిలిచింది. గాయాలతో గురి అయ్యి చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న హరిపుద్దీన్ ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మిలగిరిపేట గ్రామ బిఆర్ఎస్ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తండ్రి అంజిరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వర్గీయ అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, కౌన్సిలర్ కొత్త గొల్ల సోమశేఖర్, పలువురు సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## నామినేషన్లకు ఆహ్వానం..

**ఈనెల 30 వరకు దరఖాస్తుకు గడువు విశిష్ట సేవలకు గౌరవ డాక్టరేట్.**

**పలు ప్రతిష్టాత్మక పురస్కారాల ప్రధానం.**

**స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్.**

తెలుగు జ్యోతి న్యూస్ 16 జులై సంగారెడ్డి ప్రతినిధి.



డా" ఆకుల రమేష్
చైర్మన్,
స్ఫూర్తి సర్వీసెస్ సొసైటి ఇండియా

సంగారెడ్డి జిల్లా సామాజిక బాధ్యత, సాహిత్య, వైద్య, సామాజిక సేవ తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను సత్కరించేందుకు భారత్ గౌరవ సమ్మాన్ 20 26 అండ్ సమ్మిట్ పేరుతో ప్రతిష్టాత్మక అవార్డుల ప్రధానోత్సవాన్ని నిర్వహించనున్నట్లు స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా (ఎన్ జి ఓ) పౌడర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్ (జి ఓ స్ ఆఫ్) ఇండియా, ఎన్జీవో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన ప్రతిభావంతులను గుర్తించి వారికి గౌరవ డాక్టరేట్, ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు, నాది శక్తి, సేవా రత్న, ఫ్రైడ్ అఫ్ భారత్, నంది అవార్డు, గ్లోబల్ అవార్డులను ప్రధానం చేసి ఘనంగా సత్కరించనున్నారు. ఈ అవార్డులకు చివరిగా దరఖాస్తు తేదీ 25 ఆగస్టు వరకు అర్హులు నిర్మిత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ ఆకుల రమేష్ తెలియజేశారు.

## తెర్పోల్ గ్రామంలో ముళ్ళ పొదలు తొలగిస్తూ, ఫార్మేషన్ రోడ్డు చేపడుతున్న సర్పంచ్ సతీష్ ముదిరాజ్.

తెలుగు జ్యోతి న్యూస్ 16 జూలై కొండాపూర్.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన సత్యనారాయణ ముదిరాజ్ ,గత కొన్ని సంవత్సరాలుగా జన్మనిచ్చిన ఊరు కోసం, అనేక సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నారు, గ్రామంలో విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, షూస్ పంపిణీ చేసినారు. ఆపదలో ఉన్న పేదవారికి తోచిన సహాయం చేయడం ఆయన నైజం, గ్రామ ప్రజలు ఈయన చేసిన సేవలను గుర్తించి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించినారు. ఈ మధ్యనే గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతుల కల్పన, నిర్వహించిన సతీష్ ముదిరాజ్, గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక కార్యకర్తగా అనేక సేవా కార్యక్రమాలు చేసినాను అన్నారు. గ్రామ 9వ వార్డు వార్డులో నడవడానికి ఇబ్బంది అవుతుందని గ్రామపంచాయతీ వార్డు మెంబర్ అంజయ్య మరియు వార్డు సభ్యులు సర్పంచ్ సతీష్ కు తెలియజేయగానే, వెంటనే పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ సతీష్, పంచాయతీ సభ్యులు అంజయ్య మరియు గ్రామ ప్రజలను తీసుకువెళ్లి ఉప సర్పంచ్ బి మల్లేష్ సమస్యను పరిశీలించి వెంటనే పనులు ప్రారంభించి రోడ్డుకు అడ్డంగా ఉన్న ముల్లా చెట్లను, పొదలను, తొలగించినామన్నారు. ఫార్మేషన్ రోడ్డును నిర్మించిన గ్రామ సర్పంచ్ సత్యనారాయణ ముదిరాజ్. ఉప సర్పంచ్ బి మల్లేష్,ఈ కార్యక్రమానికి చూసి గ్రామ ప్రజలు ఉప సర్పంచ్ మల్లేశంను సర్పంచ్ సత్యనారాయణ ముదిరాజ్ ను అభినందిస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ అధికారులను కలవడం, ప్రజా ప్రతినిధులను కలిసి సమస్యను పరిష్కరిస్తున్న గ్రామ సర్పంచ్ సతీష్ కు గ్రామ ప్రజలు యువకులు, మహిళలు అభినందనలు తెలియజేస్తున్నారు . గ్రామ సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ భగవంతుడు నాకు ఇచ్చిన ఆర్థిక వనరులలో నుంచి కొంత భాగం స్వచ్ఛందంగా ,మా గ్రామం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తానని, పేద ప్రజల బాధ నా బాధగా భావించి తోచిన సహాయం చేస్తానన్నారు . నాకు తెర్పోల్ గ్రామ ప్రజలు ఆశీర్వదించి నమ్మకంతో సర్పంచిగా గెలిపించిన వారందరికీ వారికి సేవలు చేస్తానన్నారు, ప్రజా ప్రతినిధుల వద్దకు , ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లి గ్రామ సమస్యలను తెలియజేసి గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులను తీసుకొచ్చి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టాలన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నిర్ణయంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పదో తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులపై ఇది అదనపు భారాన్ని మోపుతుందని, వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం విచారణ సందర్భంగా కోర్టు కీలకమైన మౌఖిక వ్యాఖ్యలు చేసింది. తమిళనాడులో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. "9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టడం సరికాదు. ఆ వయసులో విద్యార్థులు ఇప్పటికే తీవ్రమైన విద్యా ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. అటువంటి సమయంలో కొత్త భాషను ఎందుకు పరిచయం చేస్తారు? అవసరమైతే ఆరో తరగతి నుంచే దీని అమలు చేయండి" అని జస్టిస్ నాగరత్న కేంద్రానికి సూచించారు. పదో తరగతి బోర్డు పరీక్షల తాలూకు ఒత్తిడి ఎనిమిదో తరగతి నుంచే మొదలవుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న సీబీఎస్ఈ నూతన నిబంధనల ప్రకారం, 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. అందులో కనీసం రెండు భారతీయ భాషలు ఉండటం తప్పనిసరి. ఈ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై గతంలోనే నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు, దీని అమలుపై స్టే ఇచ్చేందుకు మాత్రం అప్పట్లో నిరాకరించింది. తమిళనాడులో ద్విభాషా విధానం అమల్లో ఉన్న నేపథ్యంలో, నవోదయ పాఠశాలల ఏర్పాటుపై కోర్టు ప్రత్యేకంగా ప్రస్తావించింది. త్రిభాషా సూత్రంలో హిందీ తప్పనిసరి కాదని, సంస్కృతం లేదా ఇతర ప్రాంతీయ భాషలను ప్రత్యామ్నాయాలుగా పరిశీలించవచ్చని పేర్కొంది. నవోదయ విద్యాలయాలకు భూ కేటాయింపులపై తగిన నిర్ణయం తీసుకునేందుకు తమిళనాడు ప్రభుత్వానికి ఆగస్టు 11 వరకు సమయం ఇచ్చింది. ప్రస్తుత విచారణలో కోర్టు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ, ధర్మాసనం చేసిన మౌఖిక వ్యాఖ్యలు విద్యా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగలపై సర్ ప్రక్రియ

-మొదటిపేజీ తరువాయి

చాలా మంది ఇతరుల పేర్ల మీద కొలువుల్లో చేరారు. సింగరేణిలో ఉద్యోగుల సంఖ్య 2001 నాటికి లక్ష మందికి పైనే. ప్రస్తుతం ఇది 40 వేలకు తగ్గిపోయింది. పదవీ విరమణ పొందిన వారిలో ప్రస్తుతం 10 వేల మంది జీవించి ఉండగా, వారి కుటుంబ సభ్యులతో కలిపి 25 వేలకు చేరుతోంది.

**పేర్లు ఎందుకు మార్చుకున్నారంటే**

అప్పట్లో బొగ్గు టబ్బుల చక్రాలు, ఇసుక బస్తాలు ఎత్తడం, పరగు పందెం వంటి పద్ధతుల ద్వారా వేల సంఖ్యలో సింగరేణి కొలువుల్లో చేరారు. ఆ కాలంలో గని ప్రమాదాలు ఎక్కువగా జరిగేవి. దీంతో చాలా మంది పని చేసేందుకు మొగ్గు చూపేవారు కాదు. అయితే, ఎంప్లాయ్?మెంట్ కార్డు ఉన్నవారికి డబ్బు చెల్లించి ఇతరులు దాన్ని వినియోగించు కున్నారు. ఈ క్రమంలో ఆ కార్డులోని పేరు మీదనే చాలా మంది గనిలో ఉద్యోగాల్లోకెక్కారు. దీనికి తోడు అప్పుడు జీఎంల స్థాయిలో ఉద్యోగ నియామకం ఉండటం వల్ల డబ్బులు తీసుకొని వారికి తెలిసిన వారిని, బంధువులను నియమించారు. ఈ విధంగా కార్డులోని మారు పేర్లతో చేరినవారు ఉద్యోగంలో కొనసాగినంత వరకూ అదే పేరుతోనే పని చేశారు.

**2002 నాటి ఓటరు జాబితా కోసం**

సాధారణంగా కోల్‌బెల్ట్‌లో ఒక చోటు నుంచి మరో ప్రాంతానికి బదిలీలు జరుగుతుంటాయి. ఇలా చాలా మంది అధికారులు, శ్రామికులు ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. ఇప్పుడు వారు 2002 నాటి ఓటరు జాబితా ఎక్కడ దొరుకుతుందో తెలియక ఎంతో అవస్థ పడుతున్నారు. చదువుకున్నవారితో పాటు విద్యావంతులైన పిల్లల సహాయం ద్వారా పలువురు 2002 నాటి జాబితాను ఆన్‌లైన్‌లో పొందగలిగారు. అయినా చాలా మందికి సర్ సమాచారం అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. చిరునామా మారిన వారి వివరాలు బీఎల్‌ఓలకు తెలియక ఆచూకీ కోసం వారు ఇబ్బంది పడుతున్నారు.

**'అసలు పేరు రాసే అవకాశం లేదు'**



కరోనా సమయంలో రమణయ్య (పేరు మార్చాం) అనే ఓ విశ్రాంత ఉద్యోగి చనిపోయారు. ఈయన గతంలో మారు పేరుతో గనిలో ఉద్యోగం చేశారు. ఈయనకు ముగ్గురు కుమారుల్లో మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా ఒకరికి కొలువు ఇప్పించారు. తండ్రి మారు పేరుతో ఉన్న ఇంటిపేరుతోనే కుమారుడు కూడా తన పేరును కొనసాగించి ఉద్యోగంలో చేరాడు. తమ తండ్రి అసలు పేరుతో చెలామణి అవుతున్న మిగితా ఇద్దరు కుమారులకు ఇప్పుడు సమస్యగా ఎదురైంది. 2002 తమ తండ్రి పేరు ప్రకారం ఇప్పుడు సర్? జాబితాలో నింపడానికి అవకాశం లేకుండా పోయిందని వారిద్దరు వాపోతున్నారు.

**సొంత పేరుతో ఓటు కోల్పోయే ప్రమాదం**

రామయ్య (అసలు పేరు కాదు) అనే ఓ రిటైర్డ్ ఉద్యోగి రాజి రెడ్డి అనే పేరుతో గతం ఉద్యోగంలో చేరారు. పదవీ విరమణ పొందిన తర్వాత సొంతూరుకు వెళ్లి వ్యవసాయ భూములను చూసుకుంటూ సొంత పేరుతో చెలామణి అవుతున్నారు. క్రమంగా అన్ని రికార్డుల్లోనూ ఇదే పేరును వినియోగించారు. అయితే, పాత మారు పేరు లేకపోవడంతో అతని భార్యాపిల్లల ఓట్లు కూడా కోల్పోయే ప్రమాదం నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అత్యధికంగా అలియాస్ పేర్లే**

సింగరేణిలో 2002 నాటికి 1.05 లక్షల మంది ఉద్యోగులు ఉండేవారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా సుమారు 65 వేల మంది వరకు ఉద్యోగ విరమణ చేసి ఉండొచ్చు. వీరిలో 80 శాతం మంది నిరక్షరాస్యులే ఉన్నారు. దీంతో చాలా మంది అలియాస్ పేర్లతో ఉన్నవారి సంఖ్యే అధికం. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇలా అలియాస్ పేర్లను క్రమబద్ధీకరణ చేయాలని కసరత్తు చేసింది. కానీ, పలు కారణాలతో అది కార్యరూపం దాల్చకపోవడంతో ఈ సమస్య అలాగే ఉండిపోయింది.

# గ్రీన్?వ్యాలీగా మారనున్న ఓయూ
# వెయ్యి కోట్లతో సిద్ధమవుతున్న డీపీఆర్

ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్? చరిత్రలో అంతర్భాగం. ఎన్నో లక్షల మంది విద్యార్థులకు చదువు చెప్పడంతో పాటు సమాజ నిర్మాణంలో వారిని భాగస్వాములను చేసింది. నీళ్లు, నిధులు, నియమకాలే లక్ష్యంగా ఉవ్వెత్తిన ఎగసిన తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లోనూ ఓయూ ముఖ్యపాత్ర పోషించింది. రాష్ట్ర ఆవిర్భానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. అంతటి ప్రాముఖ్యత ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం కొత్త రూపును సంతరించుకోనుంది. వర్సిటీలో త్వరలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులు శ్రీకారం చుట్టనున్నారు. ఓయూ అభివృద్ధికి బాటలు : 108 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆనవాళ్లు భవిష్యత్? తరాలకు తెలిపేలా అత్యాధునిక సాంకేతిక భవన నిర్మాణాలుండేలా సరికొత్తగా తీర్చిదిద్దనున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అంతర్భాగమైన ఓయూ భవిష్యత్? తరాల వారికి ఉపయో గపడాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడంతో పాటు రూ.1,000 కోట్ల నిధులను కేటాయించారు. ఈ మేరకు యూనివర్సిటీ అధికారులు డీపీఆర్(సమగ్ర ప్రాజెక్టు నివేదిక) తయారీని కన్సల్టెంట్లకు అప్పగించారు. దీంతో వర్సిటీ అభివృద్ధికి బాటలు పడనున్నాయి.

**పర్యావరణానికి హాని కలగకుండా**

విశ్వవిద్యాలయంలో చెట్లు, పచ్చిక బయళ్లతో ప్రాంగణమంతా చల్లగా ఉంటుంది. కొత్తగా నిర్మించనున్న ఆధునిక భవనాల ద్వారా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా కొత్తగా బయో డైవర్సిటీ పార్కును అందుబాటులోకి తీసుకురా నున్నారు. ప్రాంగణంలోని చెరువులను సహజ సిద్ధంగా నీళు ండే విధంగా అధికారులు చర్యలు చేపట్టనున్నారు. వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు వీలుగా సైకిల్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నారు. అధికారులు, సందర్శకులు విద్యుత్తు వాహనాల్లో(ఈవీలు) రావాలంటూ సూచిస్తున్నారు. ఇక ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రవేశ(ఎంట్రీ), నిష్క్రమణ మార్గాల(ఎగ్జిట్?) వద్ద డిజిటల్ గేట్లను ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థులకు ప్రయోజనం కలిగేవిధంగా ఇంటిగ్రేటెడ్ డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేయనున్నారు.



అత్యాధునిక ప్రయోగశాలల కాంప్లెక్స్?లు : పరిశోధనలను ప్రోత్సహించేందుకు ఓయూలో ప్రత్యేకంగా ప్రయోగశాలల కాంప్లెక్స్‌లను నిర్మించనున్నారు. ప్రస్తుతమున్న బయోటెక్నాలజీ, ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీ, సీపీఎంబీ ప్రయోగశాలల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ ఆధారిత పరిశోధనలు కొనసాగుతున్నాయి.

"విశ్వవిద్యాలయం అభివృద్ధిలో భాగంగా పర్యావరణహిత భవనాలను నిర్మించనున్నాం. నూతన అకడమిక్ బ్లాక్, విద్యార్థుల హాస్టళ్ల నిర్మాణాల్లో అత్యాధునిక టెక్నాలజీ వినియో గించనున్నాం. దేశవ్యాప్తంగా ఐఐటీల తరహాలో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురానున్నాం. టెండర్లు ఖరారయ్యాక రెండు సంవత్సరాల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని ఆవిష్కరించనున్నాం"

**నాణ్యమైన పరిశోధనలు**

నాణ్యమైన పరిశోధనల కోసం స్పెషల్ క్లాస్‌లు ప్రారంభించి పరిశోధన నాణ్యత పెంపుపై వర్సిటీ దృష్టి సారించారు. మధ్యలో పరిశోధన నిలిపివేసిన విద్యార్థులతో వ్యక్తిగతంగా సమావేశమై రీసెర్చ్ పూర్తి చేయాలని ప్రోత్సహిస్తున్నారు. సైన్స్ విద్యార్థుల కోసం ఆధునిక ప్రయోగశాలలతో పాటు హిస్టరీ, లింగ్విస్టిక్స్, ఆంగ్లం, సోషియాలజీ తదితర విభాగాల అధ్యాపకులు దేశ, విదేశాల్లో జరిగే జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించేలా పోత్సాహాన్ని అందిస్తున్నారు. దీంతో కళాశాలలోని వివిధ విభాగాల్లో పీహెచ్‌డీ అడ్మిషన్లు పొందిన విద్యార్థులు గడువులోగా పరిశోధనలు పూర్తి చేస్తున్నారు.

**తరగతి గదులకే పరిమితం చేయకుండా**

విద్యార్థులను తరగతి గదులకు మాత్రమే పరిమితం చేయకుండా వారిలోని నిగూఢమైన ప్రతిభను వెలికితీసేందుకు కల్చరల్, డిబేట్ మీడియా, స్పోర్ట్స్ క్లబ్‌లను కూడా ఏర్పాటు చేశారు. ప్రతి నెల ఈ క్లబ్‌ల ఆధ్వర్యంలో సమావేశాలు, పోటీలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న స్కిల్స్‌ను ప్రోత్సహిస్తున్నారు.

# దశాబ్దాలుగా నెరవేరని ఆర్మూర్ లెదర్‌పార్క్ కల

చర్మకారుల కుటుంబాలు అధికంగా ఉండే జిల్లా ఉమ్మడి నిజామాబాద్. వీరికి ఉపాధి కల్పించేందుకు జిల్లాలో రెండు దశాబ్దాల క్రితం లెదర్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాలమైతే గడిచిపోయింది కానీ పనులకు మాత్రం గ్రహణం పట్టుకుంది. ప్రభుత్వాలు మారినా పనుల్లో ఏ మాత్రం పురోగతి కనిపించడం లేదు. నిధుల కేటాయింపులో ఏళ్లుగా నిర్లక్ష్యం జరుగుతోంది. రకరకాల కారణాలతో తోళ్ల పరిశ్రమ నిర్మాణ అంశం మరుగునపడుతోంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కూడా పనులకు శాపంగా మారుతోంది. పార్కు అందుబాటులోకి వస్తే బతుకులు బాగుపడుతాయని ఆశించిన చర్మకారులకు నిరాశే ఎదురవుతోంది. ఏళ్లుగా రోడ్ల పక్కనే కులవృత్తిని చేసుకుంటూ కష్టాల కడలిలో కాలం వెళ్లదీస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని లెదర్ పార్కు నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని చర్మకారులు విజ్ఞప్తి చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా అంటే గల్ఫ్ దేశాలకు వలసలు అధికంగా ఉండే జిల్లా అని పేరు. చేసేందుకు పనులు లేక ఉపాధి కోసం పురుషులు కుటుంబాలను వదిలి దూర దేశాలకు వెళితే, మహిళలు బీడీలు చుడుతుంటారు. అదే సమయంలో ఈ జిల్లాలో చర్మకారుల సంఖ్య కూడా ఎక్కువ. రోడ్ల పక్కన ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వీరు చెప్పులు కుట్టుకుంటూ బతుకుతుంటారు. అలాంటి వారి బతుకుల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2003లో లెదర్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే 23 ఏళ్లు గడిచినా ఇప్పటికీ పార్కు అందుబాటులోకి రాని దుస్థితి దాపురించింది. రాష్ట్రాలు, పాలకులు మారినా లెదర్‌పార్కు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ఎన్నికలు వచ్చినప్పుడు కొంత పనిచేయడం ఆ తర్వాత అర్ధాంతరంగా వదిలేయడం పరిపాటిగా మారుతోంది. పనుల్లో భాగంగా కట్టిన కొన్ని భవనాలు సైతం నిరుపయోగంగా మారాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001-03 మధ్య కాలంలో చర్మకారుల ఉపాధికి పెద్దపీట వేయాలని అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు అనుగుణంగా జిల్లాల్లో లెదర్‌పార్కుల ఏర్పాటుకు స్థలాన్ని, నిధులనూ కేటాయించింది. తెలంగాణలో 18 లెదర్ పార్క్‌లను ప్రతిపాదించగా అందులో ఆర్మూర్ ఒకటి. దీనికి జిరాయత్ నగర్ యానంగుట్ట ప్రాంతంలో 28 ఎకరాలు కేటాయించారు. చర్మకారులకు శిక్షణ ఇవ్వడానికి ఒక షెడ్డు నిర్మించారు. కుట్టు మిషన్?లు తెప్పించారు. కొంత మందిని ఎంపిక చేసి చెన్నైలోని ఫుట్‌పార్క్ శిక్షణ సంస్థల్లో, మరికొందరికి హైదరాబాద్‌లో చెప్పులు, బ్యాగులు తదితర చర్మ ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇప్పించారు. ఆ తర్వాత ప్రభుత్వాలు మారినా మిగతా నిర్మాణాలు పూర్తి కాలేదు. కట్టిన షెడ్డును కూడా వినియోగంలోకి తీసుకురాలేదు.

**నాణ్యత లోపించిందన్న స్థానికులు**

ఆర్మూర్ లెదర్‌పార్క్ నిర్మాణానికి 2021-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్లు, కేంద్రం మరో రూ.2 కోట్ల నిధులను కేటాయించింది. అదే సంవత్సరం లిడ్‌క్యాప్ ఎండీతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలశాఖ సంచాలకులు, ఇతర అధికారులు వచ్చి పరిశీలించారు.

## కనుల పండువగా మొదలైన గోల్కొండ బోనాలు

-మొదటిపేజీ తరువాయి

కేటాయించింది. బోనాలను సమర్పించేందుకు వచ్చిన భక్తులతో గోల్కొండ కోట కిటకిటలాడుతోంది. గోల్కొండ బోనాల వేడుకల్లో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో పాటు పలువురు ప్రముఖులు జగదాంబిక అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పట్టు వస్త్రాలు, బోనం సమర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పోతురాజుల విన్యాసాల్లో ఉత్సాహంగా పాల్గొని, చేతిలో కొరడా పట్టుకుని నృత్యం చేయడం అందరినీ ఆకట్టుకుంది. కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

కాకతీయుల కాలం నుంచి బోనాలు జరుపుతున్నారు. నిజాం కాలంలోనూ ఈ అమ్మవార్లను కొలిచేవారు. హైదరాబాద్‌లో ప్లేగు వ్యాధి సంభవించినప్పుడు నగరానికి చెందిన సైనికులు ఉజ్జయిని అమ్మవారిని మొక్కినప్పుడే తగ్గింది. అప్పటి నుంచి గోల్కొండ బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భక్తులు గోల్కొండకు వచ్చి బోనాలను సమర్పిస్తుంటారు

బోనాలు ప్రారంభమైన మట్నదటిరోజే వ్రీ ఈటల రాజేందర్ వచ్చి మట్నక్కులు చెల్లించుకొని, ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ ప్రజల జీవన విధానం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచే బోనాల పండగ ఆధ్యాత్మిక, సాంస్కృతిక మహోత్సవమని ఈటల కొనియాడారు. మంచి వర్షాలు కురిసి, పాడి పంటలతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకొనే సంప్రదాయం తెలంగాణలో ఉంది. రాబోయే తరాలకు కూడా ఈ సంప్రదాయం కొనసాగించే ప్రయత్నమే ఈ బోనాల జాతర. గోల్కొండ బోనాల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను

2 వేల మంది బందోబస్తు : ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 2 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనర్ తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రామ్‌దేవ్‌గూడ, లంగర్‌హౌస్, బంజారా దర్వాజా తదితర మార్గాల్లో రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు ఉంటాయని సీపీ తెలిపారు. లక్షలాది మంది భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో చైన్ స్నాచింగ్, పిక్‌పాకెటింగ్ వంటి నేరాలను నివారించేందుకు హైదరాబాద్ పోలీసులు వినూత్న చర్యలు చేపట్టారు. నగరంలోని మోస్ట్ వాంటెడ్ చైన్ స్నాచర్ల ఫొటోలతో ప్రత్యేక హెచ్చరిక బ్యానర్లను రూపొందించి ప్రధాన కూడళ్లలో ప్రదర్శించారు. ఆభరణాలు, నగదు, ఫోన్ల విషయంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## 'బుల్లెట్' గుబులు!

-మొదటిపేజీ తరువాయి

శివారుల్లో బుల్లెట్ ట్రైన్ అందుబాటులోకి రానుందనే దానికి మరింత బలం చేకూరింది. దీనికితోడు శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని బహదూర్‌గూడ వద్ద బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 600 ఎకరాల భూమిని కేటాయించింది. ఇక్కడినుంచే మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇందులో భాగంగానే శంషాబాద్-ముంబయి, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-అమరావతి-చెన్నై కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఇందులో ముంబయి మార్గానికి సంబంధించి బహదూర్‌గూడ వద్ద మొదలై మొయినాబాద్, చేవెళ్ల, వికారాబాద్ మీదుగా కారిడార్‌ను నిర్మాణం చేస్తారు. పదిరోజులుగా దీనికి సంబంధించి రైల్వే యంత్రాంగం వేగంగా మార్కింగ్‌లు వేస్తున్నారు. శంషాబాద్ మండలంలోని చౌదరిగూడ, కేబీదొడ్డి, సుల్తాన్‌పల్లి గ్రామాలతో పాటు మొయినాబాద్ మండలంలోని సురంగల్, కేతిరెడ్డిపల్లి, అమ్డాపూర్ కూడళ్లల్లో మార్కింగ్‌లు వేశారు. ఎలాంటి మూలమలుపులు లేకుండా ప్రతి 5 కిలో మీటర్లకు ఒక చోట మార్కింగ్ వేస్తున్నారు. ఈ మార్కింగ్‌లు పచ్చటి పంట పొలాల మధ్య నుంచే వస్తుండటంతో రైతులు తమ భూములు కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నాలుగు వరుసల్లో**

ప్రస్తుతం మార్కింగ్ ఇస్తున్న బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని నాలుగు వరుసల్లో నిర్మిస్తారని తెలుస్తోంది. ఇందుకోసం సుమారుగా 300 అడుగుల వెడల్పుతో భూసేకరణ చేసే అవకాశం ఉంది. ఆయా మార్గాల్లో చిన్న, సన్నకారు రైతుల భూములే ఎక్కువగా ఉండటం సమస్య ఏర్పడటానికి కారణమవ్వొచ్చు. ఒకవేళ ఇదే కార్యరూపం దాలిస్తే భూములు కోల్పోయే రైతులకు ఎంత మేర పరిహారం అందుతుందనే దానిపై స్పష్టత లేదు. రెవెన్యూ అధికారులకు సైతం రైల్వేశాఖ నుంచి ఈ విషయంలో స్పష్టత లేదు. బుల్లెట్ ట్రైన్ మార్గానికి ఇరువైపులా సర్వీసు దారులను సైతం అందుబాటులోకి తెచ్చే అవకాశం కనిపిస్తోంది. శంషాబాద్ మండలం కేబీదొడ్డి గ్రామం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం కూడా ఉంది.


## ఓట్లు వేయలేదనే కక్షతోనే సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేశారు

-మొదటిపేజీ తరువాయి

బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేయలేదనే కోపంతో... గిరిజనులు అధికంగా ఉండే కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు లైఫ్ లైన్ లాంటి సీతారామ ప్రాజెక్ట్‌కు గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని పొంగులేటి ఆరోపించారు. ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన బీఆర్‌ఎస్ పెద్దలు కడుపులో విషం పెట్టుకుని, అబద్ధాలు ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో ప్రజల కష్టాలను గుర్తించని నాటి నాయకులు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చూసి జ్ఞానం తెచ్చుకోవాలని హితవు పలికారు. "గత ప్రభుత్వం కట్టిందని మేము ఏ ప్రాజెక్ట్‌ను వదిలేయం. ఎటువంటి భేషజాలకు, పట్టుదలకు పోకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. సీతారామతో పాటు కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కూడా పునరుద్ధరించే తపనతో పనిచేస్తున్నాం" అని మంత్రి స్పష్టం చేశారు. దివంగత రాజశేఖర రెడ్డి హయాంలో ప్రాజెక్ట్‌లకు మహర్దశ పట్టినట్లే, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దశలవారీగా నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత పాలకులు ఉన్న నిధులన్నీ కొల్లగొట్టినా... కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేస్తూ ఒకవైపు సంక్షేమ పథకాలను, మరోవైపు ప్రాజెక్టులను నడిపిస్తోందని పొంగులేటి వివరించారు. గతంలో ఈ సీతారామ ప్రాజెక్ట్‌కు కేవలం రూ. 115 కోట్లు మాత్రమే ఖర్చు చేసి వదిలేశారని... కానీ ఇప్పుడు తమ ప్రభుత్వం నిధులిచ్చి, 1,480 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి ఖమ్మం, వైరా, సత్తుపల్లి తదితర ప్రాంతాల తాగునీటి అవసరాలను తీరుస్తోందని చెప్పారు. దీని ద్వారా ప్రస్తుతం 1.25 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తూ కరవు నుంచి రైతులను కాపాడుతున్నామని, అవసరమైతే అదనంగా కూడా నీటిని విడుదల చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం గట్టిగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

## రైతులకు కరెంట్ ఇవ్వకపోగా భూములపై ట్యాక్స్ వేస్తారట..

రిటైర్డ్ ఇంజినీర్లు, తెలంగాణ సాగునీటి పారుదల శాఖ మేడిగడ్డ గేట్లు మూయకుండా కన్నెపల్లి గేట్లు ఎత్తొచ్చని చెప్తే.. ఆ నీళ్లు ఎత్తొచ్చని చెప్పిన ఇంజినీర్లను జైళ్లలో పెడతమని, బెల్ట్‌తో కొడ్తమని రాజకీయాలు చేస్తున్నది మీరని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులకు నీరందంచండి..కరెంట్ ఇవ్వండి..విద్యుత్ సామర్థ్యం ఉన్నది.. విద్యుత్ ప్లాంట్లు ఉన్నయి. బొగ్గు లేక విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. దృష్టి పెట్టండి అని ప్రభుత్వాన్ని ముల్లు కట్టె పెట్టి నిద్రలేపుతున్నాం. మీకు విషయాలు చెబుతున్నమన్నారు. రాజకీయాలు చేయడం మీరు మానండి.. విద్యుత్ ఉత్పత్తి పెంచండి.. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇవ్వండని ప్రభుత్వానికి హరీశ్ రావు సూచించారు.. రైతులకు కరెంట్ ఇవ్వకపోగా ఇప్పుడు భూములపై ట్యాక్స్ చేస్తారట. కమీషన్ల కోసం గ్రీన్ ఎనర్జీ పాలసీని నిలిపేశారు. నాణ్యమైన బొగ్గును వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. దేవాదులకు నీళ్లు అందడానికి కారణం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో కోతలు-వాతలు తప్ప ఏమీ లేవన్నారు. రైతులకు కరెంట్ ఇవ్వకపోగా ఇప్పుడు భూములపై ట్యాక్స్ వేస్తారట. రైతులకు నీళ్లు ఇవ్వమంటే రక్తం పారిస్తామంటున్నారు. రెండు పంటలకు బోనస్ ఎగ్గొట్టారు. విద్యుత్ కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారు. విద్యుత్ సామర్థ్యం ఉన్నా ఉత్పత్తి చేయలేకపోతున్నారు.




## ప్రభాస్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 'పౌజీ' రిలీజ్ డేట్ వచ్చేసింది

ప్రభాస్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'పౌజీ' ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. డిసెంబర్ 3న ఈ మూవీ విడుదల కానుంది. ఈ మేరకు చిత్రబృందం రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేసింది. అందులో ప్రభాస్.. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్నాడు. మునుపెన్నడూ ఇలాంటి పాత్రలో ప్రభాస్‌ని చూడలేదు. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో ఇమాన్వి హీరోయిన్‌గా నటించగా.. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్ర బృందం త్వరలోనే షూటింగ్ ముగించుకొని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీ కానుంది. ప్రచారంలో భాగంగా మరికొద్ది రోజుల్లో ఈ సినిమా నుంచి ఒక లిరికల్ సాంగ్‌ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట.

## అప్పులోళ్లు ఇంటిమీదకు వచ్చేవాళ్లు.. కూలీ పనికి వెళ్లా: విజయ్ సేతుపతి



సినిమా పరిశ్రమలో ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా స్వయంకృషితో ఎదిగిన నటుల్లో తమిళ 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి ఒకరు. కేవలం కోలీవుడ్‌లోనే కాకుండా టాలీవుడ్‌లోనూ తనదైన నటనతో విపరీతమైన అభిమానులను సంపాదించుకున్నారాయన. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో విజయ్ సేతుపతి తన బాల్యం, కుటుంబం ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందుల గురించి వివరించాడు.

**నాన్న పక్కనే కూర్చునేవాడిని**

చిన్నప్పుడు మేము చాలా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాం. మా నాన్న మా కోసం చాలా అప్పులు చేశాడు. అవి కట్టేందుకు చాలా ఇబ్బంది పడ్డాం. ఒక్కోసారి అప్పులు కట్టలేదని మా ఇంటిపైకి దాడికి వచ్చేవాళ్లు. ఆ సమయంలో మా నాన్న ఒంటరిగా బాధపడకూడదని నేను ఎప్పుడూ ఆయన పక్కనే కూర్చునేవాడిని. మా నాన్నకు ఒక అలవాటు ఉండేది. ప్రతి రోజు రాత్రి 9.30 గంటలకు బుల్లెట్ బండిపై ఇంటికి వస్తూ.. ఫ్రైడ్ రైస్ తీసుకొచ్చేవాడు. మాతో షేర్ చేసుకొని తినేవాడు. అది నా జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకం.


**డబ్బుల కోసం సినిమాల్లోకి వచ్చా**

నటుడు అవ్వాలనేది నా లక్ష్యమే కాదు. కేవలం కుటుంబ బాధ్యతలు, ఆర్థిక అవసరాల కోసమే నేను సినిమాల్లోకి వచ్చా. మొదట్లో సినిమాల్లో నటించడం నచ్చేది కాదు. కష్టపడి పని చేయడం అంటే చాలా ఇష్టం. ఏ పని అయినా సరే గౌరవంగా చేయడం నా అలవాటు. సినిమాల్లోకి రాకముందు దుబాయ్‌లో అకౌంటెంట్‌గా పని చేశా. స్కూల్ ఏజ్‌లో కూలీ పనికి వెళ్లాను. రిటైల్ స్టోర్‌లో సేల్స్‌మ్యాన్‌గా, ఫాస్ట్ ఫుడ్ జాయింట్‌లో క్యాషియర్‌గా, ఫోన్ బూత్ ఆపరేటర్‌గా ఇలా చాలా పనులు ఇష్టంలో చేశాను.

**అలా సినిమాల్లోకి..**

'దుబాయ్ నుంచి ఇండియా తిరిగి వచ్చాక నాటక రంగం వారితో పరిచయం ఏర్పడింది. ఆ అనుభవంతోనే సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ నటుడిగా మారాను'అని విజయ్ చెప్పుకొచ్చాడు. 'తెన్మేర్కు పరువకాట్రు' చిత్రంతో హీరోగా మారిన ఆయన.. ఆ తర్వాత 'సూదు కావ్వుమ్', 'విక్రమ్ వేద' 'మహారాజా' వంటి వైవిధ్యమైన చిత్రాలతో అగ్ర నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన హీరోగా నటించిన 'ట్రైన్', 'స్లమ్ డాగ్' సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

## నేను హీరో మెటిరియల్ కాదు.. ఆ సినిమా చేయను అని చెప్పా.. జగపతి బాబు..



తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న నటుడు జగపతిబాబు. ప్రస్తుతం సహాయ నటుడిగా రాణిస్తున్న ఆయన.. ఇప్పుడు ప్రధాన పాత్రలో నటించిన సినిమా వదలా. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాను హీరో మెటీరియల్ కాదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హీరో అనే ట్యాగ్‌ను తాను నమ్మనని, సినిమా టైటిల్స్, హీరో ఇమేజ్ వంటి వాటి గురించి లెక్కలు వేసుకోనని ఆయన స్పష్టం చేశారు. "నేను ఎప్పుడూ పెద్ద హీరోని కాను. ఏదో ఇమేజ్ ఉంటుంది, కానీ నా ప్రకారం ఇమేజ్ అనేది ఏమీ కాదు. ఒకే ఇమేజ్‌తో ఎన్ని సినిమాలు చేస్తాం? ఎక్కడో ఆగిపోతాం. అసలు నేను హీరో కాన్సెప్ట్‌ను నమ్మను. హీరో అనేది కేవలం ఒక ట్యాగ్ మాత్రమే. జీవితంలో హీరోగా ఉండాలి కానీ, సినిమాల్లో కాదు" అని జగపతిబాబు అన్నారు. సినిమాల్లో హీరోగా వచ్చిపోయే పాత్రల మాదిరిగానే జీవితంలో సంతోషం, బాధ వంటివి కూడా తాత్కాలికమేనని, అవి వచ్చిపోతుంటాయని చెప్పుకొచ్చారు. తన చిన్నతనం నుంచే అన్నింటినీ వదిలేయడం, సరెండర్ అవ్వడం అలవాటు చేసుకున్నానని జగపతిబాబు పేర్కొన్నారు. "అన్నీ సరెండర్, సరెండర్, సరెండర్, సబ్మిషన్, వదిలేయడమే. ఎందుకంటే దట్ ఈజ్ ద వే లైఫ్ ఈజ్. ఇప్పుడు వదలాలి. ఇప్పుడు హ్యాపీనెస్, శాడ్ నెస్ అన్నీ కూడా టెంపరరీయే. వచ్చి పోయే. ఇవి కూడా అంతే" అని ఆయన తన తత్వాన్ని తెలియజేశారు. హీరోగా కెరీర్ ముగిసిన తర్వాత నెక్స్ట్ ఏమిటి అనే ప్రశ్న తనకు చాలా సింపుల్‌గా మారిందని, తాను పరిశ్రమలోకి రాకముందే ఆ హీరో ట్యాగ్‌ను డ్రాప్ చేశానని తెలిపారు. అయితే, నిర్మాతలు కోరడం వల్ల కొన్ని సినిమాలు చేయాల్సి వచ్చిందని చెప్పారు. ప్రవరాఖ్యుడు సినిమా సమయంలో జరిగిన ఒక సంఘటనను ఆయన వివరించారు. అది 2009 నాటి విషయం అని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తాను రాజరవీంద్రకు చెప్పానని, "నా మీద తొమ్మిది కోట్లు పెట్టి సినిమా చేస్తే అది వర్కౌట్ కాదు. 100% డబ్బులు పోతాయి" అని స్పష్టంగా హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అప్పుడు రాజరవీంద్ర, "సార్, మీకు ఉన్న ఒక సినిమా అది. అది కూడా వదులుకుంటారా? డ్రాప్ చేస్తారా?" అని అడిగారని తెలిపారు. అందుకు తాను, "డబ్బులు కూడా పోతాయి కదా? వాట్ ఈజ్ ద పాయింట్? ఎవడో కొన్నప్పుడు ఆ సినిమా డబ్బులు తీసుకున్నప్పుడు అది ఫ్లాప్ కింద లెక్కే కదా?" అని సమాధానం ఇచ్చినట్లు చెప్పారు. అప్పటికే తాను హీరో మెటీరియల్ కానని, ఆ చాప్టర్ ముగిసిందని అంగీకరించానని జగపతిబాబు వెల్లడించారు. గతంలో గుమ్మడి గారు, కాంతారావు వంటి నటుల గురించి ప్రస్తావిస్తూ, ఒకే రకమైన పాత్రలు లేదా ఇమేజ్ వస్తే ఆ ముద్ర పడిపోతుందనే భయం తనలో లేదని జగపతిబాబు స్పష్టం చేశారు. అందుకే, క్యారెక్టర్ రోల్స్, మల్టీస్టారర్లలో నటించడానికి తనకు ఎటువంటి భయం లేదని, "మళ్లీ క్యారెక్టర్ ఇస్తారేమో, హీరో ఇవ్వరేమో" అనే ఆలోచన తనకు లేదని అన్నారు. జీవితం చాలా సింపుల్‌గా ఉంటుందని, దానిని అంతే సింపుల్‌గా చూడాలని అన్నారు.




## మహాప్రభు జగన్నాథ్ సినిమా రిలీజ్‌పై స్టే.. సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ

న్యూఢిల్లీ: ఎలీ యానిమేషన్స్ సంస్థ నిర్మించిన మహాప్రభు జగన్నాథ్ చిత్రాన్ని శుక్రవారం రిలీజ్ చేయాల్సి ఉన్నది. కానీ ఆ ఫిల్మ్ రిలీజ్‌పై ఒడిశా హైకోర్టు స్టే విధించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలు అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ఇవాళ వెల్లడించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనాతో కూడిన ధర్మాసనం ఈ కేసులో అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. తక్షణమే ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ కోరారు. యానిమేషన్ ఫిల్మ్‌లో జగన్నాథుడి పాత్రను చిత్రీకరించిన విధానంపై న్యాయ సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని ఒడిశా హైకోర్టు తన తీర్పులో చెప్పింది. మహేశ్ కుమార్ సాహూ దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు తాత్కాలిక ఆదేశాలు ఇస్తూ సినిమా రిలీజ్‌పై స్టే విధించింది. పిల్ దాఖలు చేసిన వారిలో పూరి ఆచార్య డాక్టర్ ప్రమోద్ కుమార్, ఉమాశంకర్ ఆచార్య కూడా ఉన్నారు. ఒడిశాలో చిత్ర ప్రదర్శన ఆపేయాలని, ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ ఇచ్చిన సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఒడిశా కోర్టులో పిటీషన్ వేశారు. చిత్రంలో జగన్నాథుడి బాల్యం, డైలాగ్‌లు, సాహసాలు, యుద్ధ సన్నివేశాలు చూపించిన తీరును తప్పుపట్టారు. ఆ సన్నివేశాలన్నీ స్కంద పురాణం, బ్రహ్మ పురాణం, సనాతన ఆలయ సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు పిటీషన్‌లో అభ్యంతరాలు తెలిపారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223